జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 11 | జులై | 2025 ◆ పేజీలు : 4

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు... హాజరైన ఎమ్మెల్యే రాగమయి.



2 లో...



# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం

- పకడ్బందీగా సంస్థాగత నియామకాలు
- యువకులకూ ప్రాధాన్యత కల్పిస్తాం
- సిడబ్ల్యూసి ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి
- కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుంది
- అందరికీ సమన్యాయమే కాంగ్రెస్ ప్రధాన సిద్ధాంతం
- సిడబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు, మాజీ ఏఐసీసీ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సి డబ్ల్యూ సి చల్లా వంశీ చంద్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ప్రతి పోలింగ్ బూత్లో కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు.పోలింగ్ స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీ, గ్రామ శాఖ, మండల శాఖ,జిల్లా శాఖ అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ఈ కమిటీలను బలోపేతం చేయబోతున్నామని అన్నారు.అందుకు గాను 2025 సంవత్సరాన్ని సంస్థాగత సంవత్సరంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా గుజరాత్ ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోని పూర్తి చేయడం జరిగింది అని అన్నారు .ప్రతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియామకం కోసం స్వయంగా రాహుల్ గాంధీ గుజరాత్ వెళ్లి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్థాయి వాళ్లను కూడా ప్రతి జిల్లాకి ఒకరని పంపించి అక్కడ ఉన్నటువంటి కార్యకర్తలతోటి నాయకులతోటి ప్రతి ఒక్కరితో మాట్లాడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించడం జరిగింది అని అన్నారు.నాతోపాటు ఇంకా 9 మందిని ప్రతి ఒక్కరిని ఒక్కొక్క ఉమ్మడి జిల్లాకు వ్యవ హారాలను చూడడానికి మండల కమిటీలు మండల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆ నియామకాలని పర్యవే క్షించడానికి తనను కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకి

మిగతా 2 లో...

## ఆగస్టు మొదటి వారం నాటికి కోడిగుడ్ల
# సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి


- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- నిబంధనల ప్రకారం కోడిగుడ్ల టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాలి
- విద్యా సంస్థలకు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్



2 లో..

## సకాలంలో సీఎంఆర్ రైస్
# డెలివరీ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రతి రోజు 40 ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యంగా పని చేయాలి
- సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమీక్షించిన అదనపు కలెక్టర్



2 లో..

## సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి పెండింగ్ 36 అండర్ టేకింగ్స్ రైస్ మిల్లుల నుంచి మూడు రోజుల్లో రావాలని అన్నారు. అండర్ టేకింగ్స్ రాని రైస్ మిల్లులకు సీఎంఆర్ ఆపాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖరీఫ్ సీజన్ పెండింగ్ 45 ఏసికే రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 2024-25 పెండింగ్ ఖరీఫ్ 45 ఏసికే వారం, పది రోజులలో వస్తాయని, సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సన్నద్ధం కావాలని అన్నారు.రబీ సీజన్ సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రారంభించాలని, ప్రతి బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి రోజు 2 ఏసికే, రా రైస్ మిల్లు నుంచి 1 ఏసికే చొప్పున మన జిల్లాలో ప్రతి రోజు 40 ప్లస్ ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. 2025-26 సీజన్ ఖరీఫ్, రబీ నుంచి బ్యాంకు గ్యారంటీ 10 శాతం ఇచ్చేలా చూడాలని అన్నారు.ఎఫ్.సి.ఐ. ప్రతినిధులు ప్రతి రోజు రైస్ డెలివరీ నిర్దేశిత లక్ష్యాల ప్రకారం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన మేర స్పేస్ ఎఫ్.సి.ఐ.కేటాయించేలా చూస్తామని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ మిల్లుల వారీగా పెండింగ్ రైస్ డెలివరీ సంబంధించి సమీక్ష నిర్వహించి త్వరగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత,ఏ.ఎం.ఓ. మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, కార్యదర్శి, ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు... హాజరైన ఎమ్మెల్యే రాగమయి.



**సత్తుపల్లి జూలై10(ప్రజా జ్యోతి).**
పట్టణ,మండలంలో గురు పౌర్ణమి వేడుకలు సాయిబాబా ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని జేవియర్ పార్క్ ఎదురుగా షిర్డీ సాయిబాబా ఆలయం,కొత్తూరు లోని సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనరు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. ఆలయంలో నారాయణ సేవ,అన్న ప్రసాదం,మధ్యాహ్నం హారతి, 108 దీపాల హారతి, సంధ్య హారతి,పల్లకి ఉత్సవం, షేజాతర లతో బాబాకు పూజలు అందించారు. ఆయా ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని శాసన సభ్యురాలు ప్రారంభించారు. ఈ వేడుకలకు భక్తులు అధికంగా హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి...)
ఇన్చార్జిగా నన్ను పంపించడం జరిగిందని అన్నారు. వివిధ కార్పోరేషన్లు వివిధ గవర్నమెంట్ డైరెక్టర్లు మెంబర్లకు సంబంధించినటువంటి నియామకాలు రాష్ట్రస్థాయిలో పూర్తి చేయడానికి ఈ జిల్లా నుంచి ప్రతి పాదనలు 12వ తారీకు వరకు పిసిసి అధ్యక్షులకు పంపించాలని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముఖ్యమైన నాయకులతో చర్చించి కాంగ్రెస్ పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తున్నారు. మొన్న జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరెవరు ఎంత ప్రభావం చూపించగలిగినారు. ఎవరు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఉపయోగపడ్డారు, కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచి సేవ చేస్తున్నారు, అనేది చర్చించి ప్రతి నియోజకవర్గం నుండి రెండు పేర్లకు తగ్గకుండా ప్రతి పాదనలు పంపడం జరుగుతుందని అన్నారు. మండల,జిల్లా స్థాయి కమిటీలకు సంబంధించి 15వ తారీకు లోపు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇవాళ అధికారంలో ఉందంటే దానికి ముఖ్య కారణం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు,కార్యకర్త కష్టమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వల్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉందనీ, మరి ముఖ్యంగా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని గ్రామస్థాయిలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పెట్టినటువంటి కష్టాలను ఓర్చుకొని దేనికి అదరకుండా బెదరకుండా కష్టపడి గ్రామస్థాయి కార్యకర్తల వల్ల కాంగ్రెస్ పార్టీలో అధికారం లో ఉందని వారిని గౌరవించుకునే బాధ్యత ఉందని అన్నారు.అంతేకాకుండా జిల్లా కాంగ్రెస్ కమిటీ,నగర కాంగ్రెస్ కమిటీ,భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తిగా సమీక్షించి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీలను ప్రతిపాదించబోతున్నామని అన్నారు. ఈ కమిటీ అధ్యక్షులకు సంబంధించి జిల్లా కమిటీ అధ్యక్షులకు కనీసం ఐదు సంవత్సరాలు పార్టీలో కష్ట పని చేసిన వారై ఉండాలని, మండల కమిటీ అధ్యక్షులకు కనీసం మూడు సంవత్సరాలు పార్టీలో విధేయతగా ఉండాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారినీ 50 శాతానికి తగ్గకుండా అందరికీ సమన్యాయం చేయబోతున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో యువత ఎంతో కీలకమని ఆనాడే రాజీవ్ గాంధీ 21 ఏళ్ల ఉన్న వయోజన ఓటు హక్కును 18 సంవత్సరాలకు మార్చిన ఘనత కాంగ్రెస్కు ఉందని నేడు అదే సిద్ధాంతాన్ని ఫాలో అవుతున్నామని అన్నారు సంస్థ గత బలోపేతంలో యువతకూ తగు ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు తెలిపారు. 12వ తారీకు వరకు జిల్లాలోనే ఉంటానని ఎవరైనా తనని కలవడానికి వీలుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయ తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు సంస్థాగత బలోపేదానికి కృషిచేయాలని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు,ఖమ్మం,పాలేరు,మధిర నియోజకవర్గ ఇంచార్జి చక్కిలం రాజేశ్వరరావు,వైరా, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్,అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి పెసర మహిపాల్ రెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి,ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు,మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, టి పి సి సి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కార్పొరేటర్ మహ్మద్ రఫీదాబేగం ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు మొదటి వారం నాటికి కోడిగుడ్ల సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా టెండర్ ను ఆగస్టు మొదటి వారం నాటికి ఫైనల్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి గురువారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ,శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మినహాయించి మిగిలిన సంక్షేమ హాస్టల్, కేజీబీవీ, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర విద్యా సంస్థలకు జిల్లా స్థాయిలోనే అవసరమైన కోడిగుడ్లు కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీకి అధికారాలు అప్పజెప్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.జిల్లా కొనుగోలు కమిటీలో విద్యాశాఖ అధికారి,ఎస్సీ అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి,గిరిజన సంక్షేమ అధికారి,రెసిడెన్షియల్ విద్యా సంస్థల జిల్లా కో-ఆర్డినేటర్లు,పశుసంవర్ధక శాఖ అధికారి, ఆగ్ మార్క్ అధికారులు సభ్యులుగా ఉంటారని అన్నారు. ఆగస్టు మొదటి వారం వరకు జిల్లాలో మధ్యాహ్నం భోజనం మినహాయించి మిగిలిన రెసిడెన్షియల్ విద్యా సంస్థలు,అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన గుడ్లను స్థానికంగా సరఫరా చేసేందుకు టెండర్లను ఫైనల్ చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.అంగన్వాడి కేంద్రాలు, కేజీబీవీలు, ఇతర విద్యా సంస్థలకు సరఫరా చేసే విధంగా టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నూతన టెండర్లు ఫైనల్ అయ్యే వరకు ప్రస్తుత సరఫరా ప్రక్రియ బ్రేక్ కాకుండా చూసుకోవాలని అన్నారు.జిల్లాలో శిథిలావస్థ భవనాలలో ఉన్న హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలను త్వరగా షిఫ్ట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.హాస్టల్స్ లో కామన్ డైట్ మెనూ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ నివేదిక అందించాలని అన్నారు.జిల్లాలోని పాఠశాలల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన క్యాంపులు చేపట్టాలని అన్నా రు. పిల్లలకు సేవింగ్స్ ఖాతా, డబ్బులు ఎలా జమ చేసుకోవాలి,ఆర్థిక అంశాల గురించి వివరించాలని అన్నారు. జిల్లాలో 6వ తరగతి విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ప్రారంభించి,దానిని ఎలా వినియోగిం చాలో అవగాహన కల్పించాలని అన్నారు.షెడ్యూల్ తయారు చేసుకుని ఏ పాఠశాలలో ఎప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో రిపోర్ట్ అందించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్.వి జయలక్ష్మీ,మైనారిటీ సంక్షేమ అధికారి డా.పురందర్,సి.ఎం.ఓ.రాజశేఖర్ ఇంచార్జీ బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్య రైతుల దినోత్సవం

**బోనకల్,జులై 10,(ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో మత్స్య రైతుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మత్స్య రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని రైతులకు వారికి కావలసిన సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎఫ్ ఓ శివప్రసాద్ కార్యాలయ సిబ్బంది కలకోట మత్స్యశాఖ డైరెక్టర్ యంగల రవికుమార్,జిల్లా మత్స్య రైతులు పాల్గొన్నారు.



# పలు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

- ఇన్స్పెక్టర్ బాలకృష్ణ
- పలు నేరాలు చేసిన దొంగ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం, రేవతి సెంటర్ కు చెందిన దొన్‌వాన్ ప్రేమ్ కుమార్ పాత నేరస్తున్ని అరెస్ట్ చేసిన ఖమ్మం రెండవ వ టౌన్ పోలీసులు.ఈ వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ళల్లో పలు దొంగ తనాలు చేస్తూ,అనేక సార్లు జైలు కు వెళ్ళి వచ్చాడు. తిరిగి ఈ సంవత్సరం కూడా ఖమ్మం రెండవ పట్టణ పరిధిలో జనవరి నెలలో మామిళ్ళగూడెం, వెంకటేశ్వర స్వామి గుడిలో కొంత నగదు,ఖమ్మం ద్వారకా నగర్ లో ఒక ఇంట్లో రాత్రి పూట దొంగ తనం చేసి బంగారు వస్తువులు దొంగిలించాడు. తర్వాత ఏప్రిల్ నెలలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఒక వ్యక్తి నడిచి వెళ్తుండగా అతని వద్ద గల రెండు బంగారు ఉంగరాలను దొంగిలించాడు. యింకా ఫెబ్రవరి లొ ఖానాపురం హవేలీ పరిధి లొ వరదయ్య నగర్ లొ ఒక అపార్ట్ మెంట్ లొ బంగారు వస్తువులను దొంగిలించాడు. అట్టి వ్యక్తి ని నిన్న పట్టుకొని దొంగ దగ్గర ఉన్న వస్తువులు సేకరించి వాటి విలువ మొత్తం సుమారుగా ఏడు లక్షల 50 వేలు ఉంటుందని అన్నారు.దొంగ నా అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.

## అన్నారుగూడెంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తల్లాడ, జులై 10 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక శిరిడి సాయిబాబా దేవాలయం లో వేడుకలు నిర్వహించారు. బాబా వారికి మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి ప్రవీణ్ అభిషేకాలు, పూజలు చేశారు. మహిళలు తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంత రం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొప్పల కమలమ్మకు నివాళులర్పించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పెద్దమ్మ కొప్పుల కమలమ్మ పెద్దకర్మను గురువారం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో నిర్వహించగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ బాబు, మాజీ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు తమ్మినేని నవీన్, మద్ది వీరారెడ్డి, వీరెల్లి ప్రసాద్, కొండాపురం శ్రీను, తోట వీరభద్రం, కన్నీటి నరసింహారావు,బోడా నాయక్,పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- భీమా, కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తాం
- జాతీయ మత్స్య రైతుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.మత్స్య రైతుల సాధక బాధకాలను సుదీర్ఘంగా చర్చించారు. మత్స్య రైతులకు భీమా, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు, ఇతర సదుపాయాల కల్పన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.భారతదేశంలో మూడు సంవత్సరాలకు సరిపడా ఆహార ఉత్పత్తుల నిలువ సామర్థ్యం కలిగి ఉన్నామని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని యువత కూడా రైతాంగం వైపు ఆసక్తి చూపాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, సంబంధిత అధికారులు, మత్స్య రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి

- మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి





**కల్లూరు జూలై 10(ప్రజా జ్యోతి):** గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలో శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరంలో ఆలయ పూజారి ఎలమంచిలి మధుసూదన శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకములు చందనాభిషేకం, పుష్పాభిషేకాలను నిర్వహించారు.బ్రహ్మశ్రీ భమిడిపాటి రవి కృష్ణ శర్మ చే 9 దీపాలను వెలిగించి విశేష పూజలు చేసి వాటి విశిష్టతను వివరించారు. భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిర కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు ప్రారంభించారు. అనంతరం శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరం వారు కల్లూరు పట్టణ పెద్దల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా (గురువులను) ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులకు లక్కినేని రఘు,కల్లూరు పురపాలక ఇన్చార్జ్ కమిషనర్ సంపత్ కుమార్, పుర మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరావు,పి ఆర్ డి ఈ రవీంద్రబాబు,ఎస్సై హరిత తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొప్పురపు బలరాం,గుగులోతు బాలాజీ,గుండ్ల పుల్లారావు,గార్లపాటి శ్రీనివాసరావు,హరి,రాజు,మురళి తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు మత్స్య పరిశోధనా స్థానంలో ఘనంగా జాతీయ మ త్స్య రైతుల దినోత్సవ వేడుకలు



**పాలేరు జులై10 ప్రజా జ్యోతి :** జాతీయ మత్స్య రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్, పాలేరు లో జూలై 10న అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పరిశోధన స్థానం అధిపతి ప్రముఖ శాస్త్రవేత్త డా. ఎం. శ్యాం ప్రసాద్ యంగ్ ప్రొఫెషనల్ – II అరుణ్ కొండూరి హాజరై, మత్స్య రైతులతో మత్స్య రైతుల దినోత్సవ ప్రాముఖ్యతపై చర్చించారు. ఈ సందర్భంగా డా. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ మత్స్య రైతుల దినోత్సవం ఎందుకు ప్రతి ఏడాది జూలై 10న జరుపుకుంటున్నామన్న చారిత్రక నేపథ్యాన్ని వివరించడంతో పాటు, ఈ దినోత్సవం ద్వారా మత్స్య రైతుల సేవలకు గల గుర్తింపు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన సుమారు 20మంది ఉత్సాహభరిత మత్స్య రైతులు పాల్గొన్నారు.

## సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి గా భాధ్యతలు స్వీకరించిన టి. మహేష్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి గా టి. మహేష్ గురువారం భాధ్యతలు స్వీకరించారు.అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.



## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**తల్లాడ, జులై 10 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని పినపాక గ్రామంలో గురు పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయంలోని ప్రాంగణంలో ఉన్న సద్గురు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు,కుంకుమ పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. సుమారు 1500 మంది భక్తులకు అన్న ప్రసాదాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపోయిన స్నేహితుని కుటుంబానికి ఆర్ధిక చేయూత



**పాలేరు జూలై10 ప్రజా జ్యోతి :**కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన చిలక బత్తిని శేషయ్య హైదరాబాద్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఆయన దశ దిన కార్యక్రమాలు అన్ని గ్రామస్థులు బంధువుల ఆర్ధిక సహకారం తో జరిపించారు. తండ్రి చావు తో కూతురు చదువు ఆగిపోవొద్దు అని ఆయన 1989-1990 బ్యాచ్ స్నేహి తులు అందరూ కలిసి 56616/- (యాభై ఆరు వేల ఆరు వందల పదహారు రూపాయలు) చందాలు వేసుకొని గురువారం శేషయ్య భార్య చంద్రకళ కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో స్నేహితులు సంపత్ అయ్య, కాసాని సైదులు , కందిబండ శ్రీధర్, ఉసిరికపల్లి వాసు , అప్పారావు ,వీరన్న , గౌస్ , జోగయ్య చారి పాపారావు ,ఉపేంద్రమ్మ , లలిత , జయశ్రీ , కొల్లు ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో 13న జరిగే దివ్యాంగుల హక్కుల సభను జయప్రదం చేయండి

- జల్లేపల్లిలో దివ్యాంగుల సమీకరణ కార్యక్రమం



**తిరుమలాయపాలెం, జూలై 10, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రాంగణంలో దివ్యాంగుల ప్రచార సభ నిర్వహించినారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు దివ్యాంగులకు 6000/- పెన్షన్ తో పాటు వారికి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ తక్షణం నెరవేర్చాలని ఖమ్మంలో జూలై 13న అంబేద్కర్ భవనం దగ్గర గల పార్కు నందు పార్టీలకతీతంగా జిల్లా మహాసభ నిర్వహించ తలపెట్టినారని మండల దివ్యాంగ నాయకులు బాలయ్య తెలియపరిచారు. ఈ క్రమంలో జిల్లా మహాసభకు దివ్యాంగులను సమీకరించే క్రమంలో జల్లేపల్లి నందు గురువారం నాడు దివ్యాంగుల ప్రచార సభ నిర్వహించినారు. ఈ సభలో పాల్గొన్న మండల బిఆర్ఎస్ అధ్యక్షులు భాష బోయిన వీరన్న దివ్యాంగుల మండల కమిటీకి చందా 5000, రూపాయలతో పాటు జల్లేపల్లి దివ్యాంగులకు పార్టీలకతీతంగా జిల్లా మహాసభకు వెళ్లేందుకుగాను ఖర్చుల నిమిత్తము 5000, భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల బిఆర్ఎస్ నాయకులు భాష బోయిన వీరన్న తెలిపారు. వీరన్న మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల సాధన కొరకు దివ్యాంగుల మహాసభకు టిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల నాయకులు వీరన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు అనపర్తి బాలయ్య, పుల్లూరు మల్సూరు, దడిదల శ్రీను, చిప్పరపల్లి వెంకటేశ్వర్లు, అన్నెపర్తి సైదులు, లచ్చమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పురోహితుడు ప్రవీణ్ ను సన్మానించిన కూసంపూడి

**సత్తుపల్లి జూలై10(ప్రజా జ్యోతి):** పట్టణానికి చెందిన పురోహితుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ శాస్త్రి ఆధ్యాత్మిక యాత్ర లో భాగంగా బుల్లెట్ బండి పై పదివేల కిలోమీటర్లు,30 రోజులపాటు దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలు సందర్శించి తను ఆధ్యాత్మిక యాత్రను విజయవంతంగా పూర్తి చేసి తిరిగి సత్తుపల్లి చేరుకున్న క్రమంలో, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆయనను అభినందించి, శాలువాలతో సత్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై నెలరోజుల పాటు పుణ్యక్షేత్రాలను సందర్శించటం సాహసం అని, ఆయన ఆధ్యాత్మిక భక్తికి అభినందనలు తెలియజేశారు. ఆయన వెంట నరుకుల్ల శ్రీను, అమరవరపు కృష్ణారావు, చాంద్ పాషా,అద్దంకి అనిల్, పర్వతనేని శివ,మట్టా శివ లు ఉన్నారు.

# పౌష్టికాహారం, పరిశుభ్రత విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎస్ టి బాలుర, బీసీ బాలికల హాస్టల్ల తనిఖీ
- మండల ప్రత్యేక అధికారి దనసరి పుల్లయ్య.




**తిరుమలాయపాలెం, జూలై 10, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో గల ఎస్ టి బాలుర, బిసి బాలికల హాస్టల్లను గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి దనసరి పుల్లయ్య. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం, శుభ్రత పరిశుభ్రత తో పాటు పలు అంశాలపై ఆరా తీశారు, అంతా సక్రమంగా నిర్వహించాలని, పిల్లలకు మనము అందించే ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పౌష్టికాహారం లోపించకుండా చర్యలు తీసుకోవాలని, పరిసరాల శుభ్రతను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని , అట్టి విషయాలపై ప్రస్తుతము సంతృప్తిగా ఉన్నానని, వీటితో పాటు పిల్లలకు ఎప్పటికప్పుడు ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని, జిల్లాస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తూ ఉంటారు, ఎప్పటికప్పుడు రికార్డులు సక్రమంగా నిర్వహించుకుంటూ ఉండాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి దనసరి పుల్లయ్యతో పాటు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, మండల వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వాకీ టాకీలతో పట్టణ పర్యవేక్షణ ఖమ్మం నగరపాలక సంస్థ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న జవాన్లకు డ్యూటీ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడానికి వాకీ టాకీలు అందజేయడం జరిగింది. ఈ వాకీ టాకీల వాడకంతో జవాన్ల కదలికలపై సమగ్ర పర్యవేక్షణ సాధ్యమవుతోంది.ప్రతి జవాన్ వాకీ టాకీ ద్వారా కనెక్ట్ అయ్యి, తాను పనిచేస్తున్న ప్రదేశాన్ని నగరపాలక సంస్థకు తెలియజేస్తున్నారు. దీని ఆధారంగా ఖమ్మం నగరపాలక సంస్థలోని నియంత్రణ గదిలో ఉన్న అధికారులు – జవాన్ ఎక్కడ పని చేస్తున్నాడు, ఏ టైం కి డ్యూటీకి వచ్చారు, ఎప్పుడు వెళ్లారు, ఎలాంటి పనులు చేపట్టారు – అన్నీ వాకీ టాకీ ద్వారా లైవ్ లొకేషన్ ఆధారంగా తెలుసుకోవచ్చు.ఈ చర్య ద్వారా పనిచేసే సిబ్బంది సమర్థత పెరగడమే కాకుండా,ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సహకరించనుంది.జవాన్ల సమర్థవంతమైన సమన్వయం, హాజరు, కర్తవ్య నిబద్ధతను పర్యవేక్షించేందుకు ఇది ఒక ప్రయోగాత్మక, ప్రగతిశీల చర్యగా నిలుస్తోంది.వాకీ టాకీలు అందుబాటులో ఉండడం వల్ల ప్రతి జవాన్‌పై నిఘా ఉంచడం సులభతరమవుతుంది.పనితీరు,సమయ పాలనపై పూర్తి సమాచారం ఉన్నందువల్ల,అవసరమైన మార్పులు,అభివృద్ధులు వేగంగా చేపట్టవచ్చు,ఖమ్మం నగరపాలక సంస్థ పట్టణ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ మరియు ఇతర మౌలిక సేవల నిర్వహణలో పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నదని అన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు చేయండి, అధిక ఆదాయం పొందండి

- జిల్లా ప్రత్యేక అధికారి దినసరి పుల్లయ్య




**తిరుమలాయపాలెం, జూలై 10, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేడిద పల్లి, ఏలు వారి గూడెం గ్రామాలలో గురువారం వ్యవసాయ ప్రత్యేక జిల్లా అధికారి దనసరి పుల్లయ్య పర్యటించారు. ప్రతి ఒక్కరు కూడా మండలంలో ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయటం అలవాటు చేసుకోవాలని ఇప్పుడు సాగు చేస్తున్న రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన, పంట సాగులోని మెలకువలు తెలియజేశారు. తిరుమలాయపాలెం మండలంలో ఆయిల్ ఫామ్ సాగుకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయని రైతులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఖర్చులు తక్కువ, దిగుబడి ఎక్కువ, ఆదాయం కూడా ఎక్కువ ఉంటుందని రైతులు ప్రత్యామ్నాయ పంటగా తమకున్న వ్యవసాయ భూముల్లో కొంతవరకి ఆయిల్ ఫామ్ చేయాలని సూచించారు ఆయిల్ ఫాం సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుండి అన్ని రకాల సబ్సిడీలు లభిస్తాయని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ దిగుబడుల శాతాన్ని పెంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి, పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి అపర్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహిబిషన్, ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం

- మొక్కలు పెంచండి, పర్యావరణాన్ని కాపాడండి
- ప్రతి ఒక్కరూ రెండు చెట్లని నాటండి
- ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్




**తిరుమలాయపాలెం, జూలై 10, ప్రజా జ్యోతి :**తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమం ప్రహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఖమ్మం వారి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం బీరోలు పెద్ద చెరువు కట్టపై నిర్వహించడం జరిగింది ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో బీరోలు గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీరోలు పెద్ద చెరువు కట్టపై ఈత చెట్లను నాటి వాటిని పరిరక్షించవలసిందిగా, వాటిని పెంచడం మూలంగా మీకు ఆదాయం వస్తుందని ఈతవనాలు పెరిగితే గౌడ కులస్తులకు ఆదాయం వస్తుందని తద్వారా మీ కుటుంబాలు బాగుపడతాయని మీ కులవృత్తులకు న్యాయం జరుగుతుందని తెలిపినారు. వనాలు పెరిగితే వర్షాలు పడతాయని వర్షాలు పడితే పంటలు పండుతాయని పంటలు పండితే జనజీవనం సజావుగా సాగుతుందని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రహిబిషన్ ఎక్సైజ్ శాఖ సిఐ చంద్రమోహన్, హెడ్ కానిస్టేబుల్ బావు సింగ్, హెడ్ కానిస్టేబుల్ నరేందర్, సిబ్బంది సురేందర్, మౌలానకర్, వీరభద్రరావు, నరసింహారావు, గురు ప్రసాద్, బీరోలు గౌడ కులస్తుల సంఘం పెద్దలు పెరుమాల సతీష్, రాములు, మల్యాల వెంకన్న, గాదగాని వెంకన్న, పెరుమల రాములు, రేఖ రామస్వామి, తండా మల్సూరు, ఆకునూరు కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మిస్ట్ కళాశాలలో గ్యాస్ పై అవగాహన... హాజరైన మట్టా

**సత్తుపల్లి జూలై10(ప్రజా జ్యోతి) :**మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో గ్యాస్ వినియోగం, ప్రమాదాలపై ఇండియన్ గ్యాస్ డీలర్లు వందనపు సత్యనారాయణ, గుండు ఉమామహే శ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. వారు మాట్లాడుతూ గ్యాస్ వినియోగంపై జాగ్రత్త లు చాలా అవసరమని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వంట పూర్తి అయిన వెంటనే గ్యాస్ ఆఫ్ చేయాలని, గ్యాస్ సరఫరా చేసే పైపును ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, ప్రాణాలు పోతే తిరిగి రావని, జాగ్రత్తగా ఉంటే ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.